# కారు ప్రభంజనమే..

- ప్రచారానికి బ్రహ్మరథం పడుతున్న ప్రజలు
- పదేండ్ల అభివృద్ధి పనులే బీఆర్ఎస్ గెలుపుమంత్రం
- అచ్చంపేట నియోజకవర్గంలో హ్యాట్రిక్ సాధించనున్న గువ్వల బాలరాజు

అచ్చంపేట, నవంబర్ 3: అచ్చంపేట నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీబలమైన శక్తిగా ఎదిగింది. తెలంగాణ ఉద్యమం నుంచి అచ్చంపేటలో బీజం నాటిన గులాబీ పార్టీ ప్రజల్లో బలంగా మారింది. కాంగ్రెస్, టీడీపీని కాదని బీఆర్ ఎస్‌కు అండగా నిలబడుతున్నారు. ఏ ఎన్నికలు జరిగినా బీఆర్ ఎస్ హవా కొనసాగింది. స్థానిక సంస్థల నుంచి అసెంబ్లీ ఎన్నికల వరకు తెలంగాణ స్వరాష్ట్రంలో బీఆర్ఎస్‌ను ఢీకొనేశక్తి ఏపార్టీకి లేకుండా పోయింది. రెండసార్లు ఎమ్మెల్యేగా గెలుపొంది మూడోసారి ఎన్నికల బరిలో దిగిన ఎమ్మెల్యే గువ్వల బాలరాజు హ్యాట్రిక్ విజయం సాధించనున్నారు. పార్టీ బలంతోపాటు ఎమ్మెల్యే గువ్వల సొంత క్యాడర్‌ను ఏర్పాటు చేసుకున్నారు. అచ్చంపేట నియోజకవర్గం 1962లో ఏర్పడింది. అప్పటినుంచి 13సార్లు ఎన్నికలు జరిగాయి. 1962నుంచి 2009వరకు జరి గిన పదకొండు ఎన్నికల్లో కాంగ్రెస్, టీడీపీ మధ్యనే ప్రధాన పోటీ ఉండేది. తెలంగాణ మలిదశ ఉద్యమం బలంగా రావడంతో గులాబీ పార్టీకి బలం పెరిగింది. 2009లో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ మినహా మిగిలిన పార్టీలు కూటమిగా ఏర్పడి పోటీ చేశాయి. నాగర్‌క ర్నూల్ పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేసిన గువ్వల బాలరాజు స్వల్ప ఓట్లతో ఓడిపో యారు. తర్వాత 2014, 2018లో జరి గిన ఎన్నికల్లో అచ్చంపేట నుంచి గులాబీ పార్టీ తరపున రెండుసార్లు ఎమ్మెల్యేగా పోటీ చేసి గెలుపొందారు. ప్రస్తుతం ప్రభుత్వ విప్‌గా పనిచేస్తున్నారు. 2022 జనవరి 26నుంచి బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడిగా పనిచేస్తున్నారు. గడపగడపకూ తెలంగాణ ఉద్యమం తీసుకెళ్లడంతో ప్రజల్లో తెలంగాణ వాదం బలంగా నాటుకున్నది. తర్వాత జరిగిన రెండు ఎన్నికల్లో గులాబీ పార్టీ వరుస విజయాలు సాధించింది. గతంలో పనిచేసిన మాజీమంత్రి దివంగత మహేంద్రనాథ్ మినహా మిగిలినవారు శాశ్వత అభివృద్ధి మార్గాలవైపు దృష్టిసారించలేదు. గతంలో పనిచేసిన ఎమ్మెల్యేలు నియోజకవర్గాన్ని పెద్దగా అభివృద్ధి చేయ లే పోయారు. సీఎం కేసీఆర్ బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి గ్రామాలు, పల్లెల్లో అభివృద్ధిలో మార్పు మొదలైంది. ప్రస్తుతం గతంలో ఎన్నడూ లేనంతగా పదేండ్లలో అచ్చంపేటలో అభివృద్ధి కనబడుతున్నది. ప్రస్తుతం అచ్చంపేట నియోజకవర్గంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ మధ్య ప్రధాన పోటీ ఉండనుంది. అచ్చంపేటలో బీఆర్ఎస్ పార్టీబలంగా ఉన్నది. సంక్షేమ పథకాలతో లబ్ధిపొందిన లబ్ధిదారులు బీఆర్ఎస్‌కు జై కొడుతున్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి గువ్వల బాలరాజు హ్యాట్రిక్ సాధించే అవకాశం ఉన్నది.ప్రస్తుతం పార్టీల బలాబలాలు బీఆర్ఎస్ నియోజకవర్గంలో పార్టీ బలంగానే ఉన్నది. సంక్షేమ పథకాలపైనే గెలుపు ఓటములు ఆధారపడి ఉన్నాయి. నియోజకవర్గం నుంచి డాక్టర్ గువ్వల బాలరాజు బీఆర్ఎస్ నుంచి రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలుపొందారు. ప్రస్తుతం ప్రభుత్వ విప్‌గా కొనసాగుతున్నారు. నియోజకవర్గంలో అందుబాటులో ఉంటూ ప్రజల మధ్యనే ఉంటారు. ముక్కుసూటిగా వ్యవహరిస్తారు. మాటిస్తే తప్పడనే నమ్మకం ప్రజల్లో ఉన్నది. మొత్తం మీద నియోజకవర్గంలో బీఆర్ఎస్ మూడోసారి విజయకేతనం ఎగురవేయనుంది. ప్రజలు బీఆర్ ఎస్‌ను ఆదరిం చుతున్నారు. నియోజకవర్గంలో అభివృద్ధి పనులు కండ్లకు కనిపిస్తుండడంతో ప్రజల్లో బీఆర్ఎస్ తిరుగులేని శక్తిగా మా రింది. పేదలు, గ్రామీణ ఓటర్లు, రైతులతో పార్టీబలంగా ఉంది. సీఎం కేసీఆర్‌కు జై కొడుతున్నారు.కాంగ్రెస్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి ఓటు బ్యాంకు ఉన్నప్పటికీ స్థానిక కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ వంశీ కృష్ణను ప్రజలు నమ్మడం లేదు. పార్టీలో బలమైన నాయకత్వం లేదు. కార్యకర్తలను గుర్తుపట్టడు. నాయకులను పట్టిం చుకోడని అంటుం టారు. పార్టీలో అసంతృప్తులు ఉన్నాయి. కాంగ్రెస్ పార్టీ నుంచి అయిదుసార్లు పోటీచేస్తే ఒక్కసారి గెలిచి నాలుగుసార్లు ఓడిపో యారు.నియోజకవర్గంలో బీజేపీ, సీపీఎం, సీపీఐ, బీఎస్పీలది పెద్దగా ప్రభావం ఉండదు. ఆపార్టీలకు ప్రజల్లో ఆధరణ లేదు. నియోజకవర్గంలో బీఆర్ ఎస్‌కు కాంగ్రెస్ పార్టీ పోటీ ఇవ్వనుంది. కాని కాంగ్రెస్ గెలిచే పరిస్థితి లేదు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే దళారులు, పెత్తం దారుల ఆధిపత్యం పెరుగుతుందని ప్రజలు చర్చిం చుకుంటున్నారు. అచ్చంపేట ప్రశాతంగా ఉండాలంటే గువ్వల బాలరాజునే గెలిపించాలని వ్యాపారులు, ప్రజలు, ఉద్యోగులు, ప్రజలనుంచి సంకేతాలు కని పిస్తున్నాయి.

**మాట నిలబెట్టుకున్న సీఎం కేసీఆర్**

సీఎం కేసీఆర్ అచ్చం పేటకు వరాలు ప్రకటిం చడంతో ప్రజల్లో మరింత విశ్వాసం పెంచింది. గతంలో అచ్చంపేటలో ఏ పాలకులు పట్టించుకోలేదు. తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తర్వాతే అభివృద్ధిలో పరుగులు పెడుతున్నది. అభివృద్ధి కూడా కండ్ల ముందు కని పిస్తోంది. అప్పర్‌ప్లాట్‌కు చివరలో ఉన్న మద్దిమడుగుకు కూడా ఇంటింటికీ మిషన్ భగీరథ జలాలు అందించి తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిం చడంతోపాటు అచ్చం పేటకు సాగునీళ్లు అందించే ప్రక్రియ మొదలుపె డతానని గత ఎన్నికల సందర్భంలో సీఎం కేసీఆర్ ఇచ్చిన మాటను నిల బెట్టుకున్నారు. అప్పర్‌ప్లాట్ సాగునీటి పథకాన్ని రూపకల్పన చేసి ఎత్తిపోతల పథకం పనుల ప్రక్రియ ప్రారంభం కావడంతో ప్రజల్లో మరింత విశ్వాసాన్ని నింపింది. మరోసారి ఏవరూ ఊహించని విధంగా సీఎం కేసీఆర్ అచ్చంపేటకు వరాలు జల్లు కురిపించడంతో అచ్చంపేట ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. అచ్చంపేటకు మహిళా డిగ్రీ గురుకుల కళాశాల, నర్సింగ్ కళాశాల మంజూరు చేశారు. అధికారంలోకి వచ్చిన నెల రోజుల్లోనే జీవో మంజూరు చేస్తానని ప్రకటించడంతో సభికుల నుంచి మద్దతు లభించింది. ఉమామహేశ్వరం, మల్లెలతీర్థం, సలేశ్వరం ఇతర పుణ్యక్షేత్రాలను పర్యాటకప్రాంతాలుగా మరింత అభివృద్ధి చేస్తామని, అప్పర్‌ప్లాట్‌కు సాగునీరు అందించే బాధ్యతనాదేనని ప్రకటించారు. నియోజవర్గ వ్యాప్తంగా దళితబంధు మంజూరు చేస్తామని ప్రక టించారు. ఈ విధంగా అచ్చం పేటకు వరాలు కురి పిం చడంతో అచ్చంపేట ప్రజానీకం పులకించి పోయారు. ప్రజలు ఆశించిన అభివృద్ధి జరుగుతుండడంతోపాటు వరాలు ప్రకటించి అచ్చంపేటను మరింత అభివృద్ధిలో పరుగులు పెట్టించే విధంగా సీఎం కేసీఆరే స్వయంగా హామీ ఇవ్వడంతో ప్రజల్లో మరింత విశ్వాసం పెంచింది.



తల్లిదండ్రులతో ప్రభుత్వ విప్ గువ్వల బాలరాజు

1) నియోజకవర్గం: అచ్చంపేట (ఎస్సీ)
2) ఓటర్లు: 2,22,566
3) పురుషులు: 1,11,967
4) మహిళలు: 1,10,596
5) ఇతరులు: 3
6) పోలింగ్ కేంద్రాలు: 265
7) మండలాలు: 8 (అచ్చంపేట, ఉప్పునుంతల, లింగాల, బల్మూర్, అమ్రాబాద్, పదర, వంగూరు, చారగొండ)
8) రెవెన్యూ డివిజన్: అచ్చంపేట, కల్వకుర్తి (అచ్చంపేట రెవెన్యూ డివిజన్ పరిధిలో – అచ్చంపేట, ఉప్పునుంతల, లింగాల, బల్మూర్, అమ్రాబాద్, పదర మండలాలు) (కల్వకుర్తి రెవెన్యూ డివిజన్ పరిధిలో– వంగూరు, చారకొండ మండలాలు)
9) 1962లో నియోజకవర్గం ఏర్పడింది
10) మొదటి ఎమ్మెల్యే: నాగయ్య
11) ఇప్పటి వరకు ఎన్నికలు జరిగిన తేదీలు, గెలిచిన వారి పేర్లు

⇨1962– నాగన్న –
⇨1967– మహేంద్రనాథ్–కాంగ్రెస్
⇨1972–మహేంద్రనాథ్–కాంగ్రెస్
⇨1978–ఆర్ఎం.మనోహర్–కాంగ్రెస్
⇨1983–మహేంద్రనాథ్–కాంగ్రెస్
⇨1985–మహేంద్రనాథ్–టీడీపీ
⇨1989–కిరణ్‌కుమార్–కాంగ్రెస్
⇨ 1994–రాములు–టీడీపీ
⇨ 1999–రాములు–టీడీపీ
⇨ 2004– డాక్టర్ వంశీకృష్ణ– కాంగ్రెస్
⇨ 2009– రాములు–టీడీపీ
⇨ 2014– గువ్వల బాలరాజు– టీఆర్ఎస్
⇨ 2018– గువ్వల బాలరాజు–టీఆర్ఎస్

12) 2014లో – పోలైనఓట్లు– 1,46,645
గువ్వల బాలరాజు –టీఆర్ఎస్ – 62,584
వంశీకృష్ణ– కాంగ్రెస్ –50764
రాములు –టీడీపీ –24,199
శ్రీరాములు –బీఎస్పీ – 3269
ఆంజనేయులు – సీపీఎం – 2595
నోటా – 1298
వెంకటేశ్వర్లు– ఆమ్‌ఆద్మీ పార్టీ–657
గెలిచిన అభ్యర్థి: గువ్వల బాలరాజు – టీఆర్ఎస్)

13).2018లో
పోలైన ఓట్లు –1,75,293
గువ్వల బాలరాజు– టీఆర్ఎస్ –87,841
డాక్టర్ వంశీకృష్ణ – కాంగ్రెస్ –78,285
మేడిపూర్ మల్లేశ్– బీజేపీ – 3,196
నోటా – 2,403
గెలిచిన అభ్యర్థి: గువ్వల బాలరాజు – టీఆర్ఎస్

# నవాబ్‌పేట పీఎస్‌లో ఏసీబీ దాడులు

- ఎస్సై అవినీతి ఆరోపణలపై విచారణ
- భూతగాదా కేసు నుంచి తప్పించేందుకు రూ.2 లక్షల ఒప్పందం!
- మల్కాపూర్ వాసి ఫిర్యాదుతో రంగంలోకి దిగిన ఏసీబీ
- ఏసీబీ డీఎస్పీ మాజీద్ అలీఖాన్

నవాబ్‌పేట, నవంబర్ 3 : ఒక భూమికి సంబంధించిన కేసులో ఉన్న నిందితులను తప్పించేందుకు డబ్బులు డిమాండ్ చేసినట్లు సమాచారం అందడంతో నవాబ్‌పేట పోలీస్‌స్టేషన్‌లో ఏసీబీ అధికారులు దాడులు చేశారు. ఏసీబీ డీఎస్పీ మాజీద్ అలీఖాన్ కథనం మేరకు.. మహబూబ్‌నగర్ జిల్లా నవాబ్‌పేట మండలంలోని మల్కాపూర్ గ్రామానికి చెందిన ఒక భూతగాదాలో తొమ్మిది మందిపై కేసు నమోదైంది. కాగా, వారిలో ఐదుగురిపై కేసు తొలగించాలని మల్కాపూర్‌కు చెందిన గజ్జి శేఖర్ ఎస్సై పురుషోత్తంను ఆశ్రయించాడు. ఇందుకుగానూ ఎస్సై రూ.5 లక్షలు డిమాండ్ చేయగా.. రూ.2 లక్షలు ఇచ్చేందుకు శేఖర్ ఒప్పందం చేసుకున్నాడు. మొదటి విడుతగా శుక్రవారం రూ.లక్ష ఇస్తున్నానని, ఎస్సైని రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకోవాలని శేఖర్ ఏసీబీ అధికారులను సమాచారం అందించాడు. ఈ క్రమంలో ఉదయం 10 గంటలకు ఏసీబీ బృందం నవాబ్‌పేట పోలీస్‌స్టేషన్‌కు వచ్చి ఎస్సై పురుషోత్తంను అదుపులోకి తీసుకొని విచారించగా అతడి వద్ద డబ్బులు దొరకలేదు. కాగా, శేఖర్ ఫిర్యాదు మేరకు ఎస్సై పురుషోత్తంపై కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నట్లు ఏసీబీ డీఎస్పీ తెలిపారు. శేఖర్ ఇచ్చిన ఆధారాలు పరిశీలించిన తర్వాత ఎస్సైపై ఎలాంటి చర్యలు ఉంటాయనేది వివరిస్తామన్నారు. ఆధారాలు లభించకపోతే ఎలాంటి చర్యలు ఉండవన్నారు.

**పోలీస్‌స్టేషన్ ఆవరణలో హైడ్రామా..**

నవాబ్‌పేట పోలీస్‌స్టేషన్ వద్ద ఉదయం నుంచి సాయంత్రం వరకు హైడ్రామా నెలకొన్నది. ఎస్సై పురుషోత్తంపై ఏసీబీ అధికారులు దాడులు చేసి డబ్బులు స్వాధీనం చేసుకున్నారనే విషయం సంచలనంగా మారింది. దీంతో మీడియా సభ్యులు, నాయకులు, ప్రజలు పెద్ద ఎత్తున పోలీస్‌స్టేషన్ పరిసరాలకు చేరుకొని ఆరా తీశారు. ఎస్సైని త్వరలో అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలిస్తారంటూ పుకార్లు వినిపించాయి. తీరా ఏసీబీ డీఎస్పీ ప్రెస్‌మీట్ ఇందుకు భిన్నంగా ఉన్నది. ఏదేమైనా నవాబ్‌పేట ఎస్సై అవినీతి ఆరోపణలపై ప్రజలు పలు రకాలుగా చర్చించుకుంటున్నారు.

## శ్రీశైలంలో ప్రత్యేక పూజలు

శ్రీశైలం, నవంబర్ 3: శ్రీశైల మహాక్షేత్రంలో భ్రమరాంబ మల్లికార్జున స్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు శాస్త్రోక్తంగా నిర్వహిస్తున్నట్లు ఈవో పెద్దిరాజు తెలిపారు. శుక్రవారం ఉదయం గ్రామదేవత అంకాలమ్మకు షష్టితిథి సందర్భంగా కుమారస్వామికి అభిషేకాలు, షోడషోపచార పూజాధి క్రతువులు నిర్వహించారు. సాయంత్రం భ్రమరాంబ అమ్మవారికి ప్రీతికరమైన గులాబీ, గన్నేరు, దేవగన్నేరు, నందివర్ధనం, గరుడ వర్ధనం, మల్లెలు, చామంతులతో పుష్పాలంకరణ చేసిన ఊయలలో స్వామి, అమ్మవార్లను ఉంచి సేవా మహా సంకల్పాన్ని పఠించి అష్టోత్తరం, త్రిశతి, ఖడ్గమాల, లలితా సహస్రనామాలతో షోడషోపచార క్రతువులు నిర్వహించారు.

## పెబ్బేరులో రూ.4.12 లక్షలు పట్టివేత



పట్టుబడ్డ డబ్బుతో ఎస్సై జగదీశ్వర్

పెబ్బేరు, నవంబర్ 3: పెబ్బేరు పట్టణంలో శుక్రవారం పోలీసులు చేపట్టిన తనిఖీల్లో రూ.4.12 లక్షలు పట్టుబడ్డాయి. పెబ్బేరు నుంచి గద్వాలకు ఆర్టీసీ బస్సులో గఫార్ అనే వ్యక్తి ఈ డబ్బును తీసుకెళ్తుండగా స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై జగదీశ్వర్ తెలిపారు. గద్వాలకు చెందిన గఫార్ చక్కెర వ్యాపారం చేస్తుంటాడని, ఇందుకు సంబంధించిన డబ్బుగా ఆయన చెబుతున్నట్లు ఎస్సై పేర్కొన్నారు. నోడల్ అధికారి సమక్షంలో ఆధారాలు సమర్పిస్తే తిరిగి ఇచ్చేయనున్నట్లు తెలిపారు. ఈ మేరకు డబ్బును స్వాధీనం చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన చెప్పారు.




ఖిల్లాలో దర్శనమిచ్చిన రూ.500 నకిలీ నోటు

## ఖిల్లాలో నకిలీ నోటు కలకలం

ఖిల్లా ఘణపురం, నవంబర్ 3: మండల కేంద్రం లో శుక్రవారం రూ.500 నకిలీ నోటు కలకలం రేపింది. ఎన్నికలు సమీపిస్తున్న వేళ ఇలా నకిలీ నోటు దర్శనమివ్వడంతో ప్రజలు అవాక్కవుతున్నారు. ప్రజలను డబ్బుతో ప్రలోభపెట్టేందుకు ఈ నోట్లను ఉప యోగిస్తున్నారా లేదా అనేది తెలియడంలేదు. ఈ ఏదీఏమైనా మండల కేంద్రంలో నకిలీ నోటు దర్శనమివ్వడంతో ప్రజలు అప్రమత్తమై తమ వద్ద ఉన్న డబ్బులను కూడా చెక్ చేసుకుంటున్నారు.

# ఖోఖోలో నాగర్‌కర్నూల్ జట్టు ప్రతిభ

నాగర్‌కర్నూల్, నవంబర్ 3 : ఉమ్మడి జిల్లా అండర్–14 విభాగం బాలికల ఖోఖో జట్టు ప్రతిభ కనబరిచింది. గద్వాల జిల్లా పాతపాలెంలో నిర్వహించిన ఖోఖో టోర్నమెంట్‌లో నాగర్‌క ర్నూల్ జిల్లా క్రీడాకారులు అత్యుత్తమ ప్రతిభను కనబరిచి వనపర్తి జిల్లా జట్టుపై రెండవ స్థానంలో విజయం సాధించి నిలిచారు. ఈ సందర్భంగా క్రీడాకారులను జిల్లా విద్యాధికారి గోవిందరాజులు, ఎస్‌జీఎఫ్ కార్యదర్శి పాండు, ఎస్‌పీసీ కార్యదర్శి ప్రసాద్‌గౌడ్, టీజీపీఈటీఏ అధ్యక్షుడు నిరంజన్, వ్యాయామ ఉపా ధ్యాయులు వెంకటయ్య, ప్రకాశ్, చాంద్, రమేశ్, సత్యనారాయణ, లక్ష్మి తదితరులు అభినందించారు.



ద్వితీయస్థానం సాధించిన నాగర్‌కర్నూల్ ఖోఖో బాలికల జట్టు